క్లుప్తంగా

నేడు వినియోగదారుల హక్కులపై పోటీలు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం, విశ్వం హైస్కూల్ క్లబ్ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు–బాధ్యతలు అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను జీవకోనలోని విశ్వం పాఠశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్, బహుమతులు అందించనున్నారు. జిల్లాలో ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ పోటీలకు హాజరవ్వాలని వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు పి.రాజారెడ్డి, విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్వీ పాలిటెక్నిక్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అమరరాజ సంస్థ ప్రతినిధులు క్యాంపస్ ప్లేస్‌మెంట్ నిర్వహించారు. ఈ ప్లేస్‌మెంట్‌కు తిరుపతి, చంద్రగిరి, గూడూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. వీరికి వివిధ విభాగాల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించి ఇందులో మెకానికల్ బ్రాంచ్ నుంచి 2, సివిల్ బ్రాంచ్ నుంచి 2, కంప్యూటర్ బ్రాంచ్ నుంచి 2, ఎలక్ట్రికల్ బ్రాంచ్ నుంచి 3, మొత్తం 9మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ అచ్యుత రామారావు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: రాస్ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి ప్రాంత పరిధిలోని మంచాల వీధి, చిన్నగుంటలో అంగన్‌వాడీ సహాయకుల ఉద్యోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు టెన్త్ పాస్ ఉండాలని, 21నుంచి 35 ఏళ్లలోపు వయస్సు కలిగిన వివాహిత మహిళలు, స్థానికంగా ఆధార్ కార్డు కలిగి వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 13 నుంచి 16వ తేదీలోపు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఎయిర్ బైపాస్ రోడ్డులోని రాస్ ప్రధాన కార్యాలయంలో అందజేయాలని కోరారు.

రామకృష్ణులు భారతీయ ఆత్మ

తిరుపతి కల్చరల్: అన్ని మతాల సారం అనుభవపూర్వకంగా తెలుసుకుని భారతీయతను ప్రకటించిన వారు రామకృష్ణ పరమహంస అని టీటీడీ వేద పాఠశాల ఆచార్యుడు ఇంద్రగంటి సత్య కిషోర్ తెలిపారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో భగవాన్ రామకృష్ణ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన సత్య కిషోర్ గృహస్థులకు శ్రీరామకృష్ణ సందేశం అనే అంశంపై ప్రసంగించారు. ఆశ్రమ కార్యదర్శి స్వామి సుకృతానంద, జయచంద్రారెడ్డి, స్వామి సత్వస్థానంద, చైతన్య, పలువురు భక్తులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

తిరుపతి క్రైమ్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాలలో మంగళవారం కేంద్రబలగాలు కవాతు నిర్వహించాయి. కేంద్రం నుంచి వచ్చిన బీఎస్‌ఎఫ్ జవాన్లు, అలిపిరి సీఐ రామచంద్రారెడ్డి పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నగర వీధుల్లో కవాతు చేపట్టారు. సత్యనారాయణపురం, జీవకోన, గాంధీ సర్కిల్ వరకు కవాతు సాగింది.

అండర్-20 రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

తిరుపతి కల్చరల్ : తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మంగళవారం సాయంత్రం అండర్ 20 రెజ్లింగ్ జిల్లా జట్టును ఎంపిక చేశారు. ముఖ్యఅతిథులుగా తిరుపతి డీఎస్‌డీవో సయ్యద్ సాహెబ్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి ఆర్.శ్రీధర్ హాజరయ్యారు. వివిధ విభాగాల జిల్లా జట్టులో బి.సాయితేజ, ఏ.హేమంత్, ఎన్.గోపి, కే.భార్గవ్, నందకుమార్, పి.సుమన్,టి.మహేష్, ఏ.ఆనంద్, డి.లీలా మోహన్, పృథ్వీ, ఎన్.జ్యోతిప్రకాష్, పి.కార్తీక్, ఎస్.మహేష్, ఏ.నాగరాజు, బి.రాజేష్ ఉన్నారు. కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఉదయ్‌కుమార్, అధ్యక్షుడు ఎన్.సురేష్, గోపి నాయుడు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన నాయీబ్రాహ్మణులు



తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం కలిశారు. సంఘం క్యాలెండర్‌ను సీఎం చేతులమీదుగా ఆవిష్కరించారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య, డైరెక్టర్ ప్రకాష్, మల్కాపురం కనకారావు పాల్గొన్నారు.

జగనన్నతోనే మహిళా సాధికారత

- వరుసగా 4వ విడత వైఎస్సార్ చేయూత అందించిన ఘనత జగనన్నదే
- వచ్చే ఎన్నికల్లో జగనన్న చేసిన మేలు చూసి ఓట్లు వేయండి
- టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



వైఎస్సార్ చేయూత చెక్కును అందజేస్తున్న టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తదితరులు

తిరుపతి మంగళం: నాలుగున్నరేళ్లల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమం కోసం అందించిన అనేక సంక్షేమ పథకాలతో మహిళా సాధికారత సాధ్యమైందని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పేర్కొన్నారు. తిరుపతి శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద ఉన్న కుళశేఖర ఆళ్వార్ రోడ్డు మార్గంలో మంగళవారం 4వ విడత వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ నిర్వహించారు. ముందుగా అక్కచెల్లెమ్మలకు జగనన్న అందించిన రూ.12.59 కోట్ల వైఎస్సార్ చేయూత చెక్కును పంపిణీ చేశారు. మాట ప్రకారం జగనన్న వైఎస్సార్ చేయూత అందించడంతో మహిళల్లో ఆనందం నెలకొంది. దాంతో వేలాదిమంది మహిళలు జగనన్న మేలు మరువలేమంటూ ఎన్నికల్లో జగనన్నకే మా మద్దతు అని చేతులెత్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల్లో 99శాతం నెరవేర్చి మాట ఇస్తే తప్పడు అన్న ఖ్యాతిని సంపాదించుకున్న ఏకైక నాయకుడు జగనన్న అని కొనియాడారు. రాష్ట్రంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో రూ.3.40లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరుతోందన్నారు. తిరుపతిలోని మహిళలకు రూ.12.59కోట్లు వైఎస్సార్ చేయూత ద్వారా అందించా



వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

రన్నారు. కరోనా సమయంలో ప్రపంచమే అతలాకుతలమైపోయిందని, అయితే ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలు మాత్రం జగనన్న అందించిన సంక్షేమ పథకాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుభిక్షంగా జీవనం సాగించారన్నారు. తిరుపతి నగరంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి జరిగిందంటే అది కేవలం జగనన్న సహకారం వల్లేనన్నారు. మాయమాటలు చెప్పే చంద్రబాబు, ఆయనకు మద్దతు ఇచ్చే పవన్‌కల్యాణ్‌లను మరోసారి నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. మేయర్ డాక్టర్ శిరీష మహిళా సంక్షేమం, సాధికారత జగనన్న పాలనలోనే సాధ్యమైందని సగర్వంగా చెప్పారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ఆశయాలకు అనుగుణంగా తిరుపతిలో భూమన అభినయ్‌రెడ్డి సాగుతూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్నను, తిరుపతిలో అభినయ్‌రెడ్డిని గెలిపించుకుంటే సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కార్పొరేటర్ తాజీన్, అదనపు కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, ఉపకమిషనర్ అమరయ్య, మెప్మా పీడీ రాధమ్మ, మిషన్ మేనేజర్ కృష్ణవేణి, పార్టీ నాయకులు ఉదయ్‌వంశీ, మునిరామిరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, రాజేంద్ర, దూది శివ, చింతా రమేష్‌యాదవ్, దినేష్‌రాయల్, గీతాయాదవ్, సాయికుమారి పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తల చూపు... తిరుపతి వైపు



ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి



మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: బెంగళూరు, హైదరాబాద్, చెన్నై తదతర నగరాల వైపే చూసే పారిశ్రామిక వేత్తలు తిరుపతి వైపు చూసేలా అభివృద్ధి చేశామని డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలో బిజినెస్ చేస్తున్న వ్యాపారవేత్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించి తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తిరుపతి పారిశ్రామిక వేత్తలకు ఎంతో అనువుగా మారిందని అభినయ్‌రెడ్డి తెలిపారు. నగరంలో ఇప్పటికే 18మాస్టర్‌ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్టులు, స్లిప్‌వేరోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, కూడళ్ల సుందరీకరణతో ట్రాఫిక్ లేని నగరంగా తీర్చిదిద్దామన్నారు. భవిష్యత్తులో మరో 14 మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తిరుపతికి ఐటీ ఇండస్ట్రీలను తీసుకొచ్చేందుకు అడుగులు వేస్తున్నామని, ఇప్పటికే పలు కంపెనీలతో చర్చించామన్నారు. అంతేకాకుండా తిరుపతిని నేరరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఐఓటీ, ఏఐ తదితర ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి 4వేల సీసీ కెమెరాలతో నిఘా నీడలో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. దీంతో తిరుపతిని అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎవ్వరూ శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధే శాశ్వతమన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని తిరుపతి మెట్రో నగరాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశానని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పారిశ్రామిక వేత్తలంతా అభివృద్ధిని ఆకాంక్షించి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

గెలుపోటములు నిర్ణయించే సత్తా యువతకే..



అభినయ్‌రెడ్డితో ఉత్సాహంగా సెల్ఫీలు దిగుతున్న యువత

- యువతను ఆదరిస్తే శరవేగంగా అభివృద్ధి
- యువతకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేలా ఐటీ కంపెనీలు తీసుకొస్తా
- తిరుపతి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే సత్తా యువతకే ఉందని, ఎన్నికల్లో యువత కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి కోరారు. తిరుపతిలోని ఎస్‌డీహెచ్‌ఆర్ కళాశాల వద్ద మంగళవారం యువత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తిరుపతి అభివృద్ధి ప్రదాతగా పేరొందిన అభినయ్‌తో సెల్ఫీలు దిగేందుకు యువత ఎగబడ్డారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎంగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉండడంతో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. యువతను ఆదరిస్తే శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. తిరుపతిలో చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళకుండా తిరుపతిలోనే ఉద్యోగాలు చేసుకునేలా ఐటీ కంపెనీలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. తిరుపతిలో తాను చేసినంతగా అభివృద్ధి గతంలో ఎవ్వరైనా చేశారని ప్రశ్నించారు. తిరుపతిలో తనను ఆశీర్వదించాలని, వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రమైన నగరంతోపాటు క్రైం ఫ్రీ సిటీగా కూడా మారుస్తానని హామీ ఇచ్చారు.



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న యువత

మహిళా వర్సిటీలో టెక్‌ఫెస్ట్ ప్రారంభం



సధర్వ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు, అధ్యాపకులు

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న సధర్వ 2కే -24 టెక్‌ఫెస్ట్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. పలు ఇంజిరింగ్ కళాశాలల నుంచి విచ్చేసిన ఈసీఈ విద్యార్థులకు ఈ టెక్‌ఫెస్ట్‌లో భాగంగా పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్, వర్క్‌షాపు, టెక్నికల్ క్విజ్, బస్‌వైర్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వీసీ డి.భారతి మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని పెంపొందించుకునేందుకు ఇలాంటి టెక్‌ఫెస్ట్ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా టెక్‌ఫెస్ట్‌కు సంబంధించిన సధర్వ ప్రొసీడింగ్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. బీఎస్‌ఎన్‌ఎల్ సబ్ డివిజినల్ ఆఫీసర్ ఎన్.వెంకటలక్ష్మి, రిజిస్ట్రార్ రజినీ, మల్లికార్జున, మాధవి, టి.లక్ష్మీ, ప్రశాంతి, ఎస్.విష్ణుప్రియ, అమృత తేజస్విని, పెద్ద సంఖ్యలో ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే క్రికెట్ విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న రైల్వే స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ

తిరుపతి(అలిపిరి): ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, గుంతకల్ డివిజన్‌లోని అన్ని బ్రాంచులలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించారు. ఇందులో భాగంగా తిరుపతి జనరల్, టెక్నికల్ బ్రాంచ్‌లు సంయుక్తంగా కార్మికులకు ఈనెల 8, 9వ తేదీలలో అగ్రికల్చరల్ కాలేజీ గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో విజయం సాధించిన సి-డబ్ల్యూ టీమ్‌కు, రన్నర్స్‌గా నిలిచిన ఎలక్ట్రికల్ టీమ్‌కు మంగళవారం తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ మెడల్, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ గుంతకల్ డివిజనల్ ప్రెసిడెంట్ సుదర్శన్ రాజు, టెక్నికల్ బ్రాంచ్ సెక్రటరీ రవీంద్ర నాయక్, చైర్మన్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించండి



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ అదితి సింగ్

తిరుపతి తుడా: రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. ఎన్నికల విధుల నిర్వహణపై మంగళవారం సెక్టోరల్ ఆఫీసర్స్, సూపర్ వైజర్స్, బీఎల్ఓలకు కచ్చపి ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో 267 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అన్ని చోట్ల చేయాల్సిన ఏర్పాట్లు ఇప్పటికే చేస్తున్నామని, అందరూ ఒకసారి సరి చూసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పులు పంపిణీ కూడా జాగ్రత్తగా చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ తహసీల్దార్ వెంకట సూర్యనారాయణ రెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహసీల్దార్ అశోక్ రెడ్డి, ఎఈఆర్‌ఓలు పాల్గొన్నారు.

మరింత విస్తృతంగా ఆర్‌బీకే సేవలు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

తిరుపతి అర్బన్: జిల్లాలోని ఆర్‌బీకేల్లో మరింత విస్తృతంగా సేవలందించాలని కలెక్టర్ లక్ష్మీ శ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వ్యవసాయం, అనుబంధరంగాల అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు వందశాతం రైతులకు అందాలని స్పష్టం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఎగుమతులను పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డిమాండ్ ఉన్న పంటలను సాగుచేస్తే గిట్టుబాటు లభిస్తుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఆర్‌బీకేల్లో ఎరువులు పక్కాగా అందుబాటులో ఉండాలని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను అర్హులందరికీ అందించాలని ఆదేశించారు. మార్కెటింగ్ విభాగాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని స్పష్టం చేశారు. మత్స్య సంపద ఆశించిన మేర ఎగుమతులు జరగకపోవడంపై మండిపడ్డారు. సేంద్రియ సాగుపై రైతులు దృష్టి సారించేలా ఆయా పద్ధతులను వివరించాలని కోరారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావు, హార్టికల్చర్ అధికారి దశరథరామిరెడ్డి, బిందు సేద్యం అధికారి సతీష్, సెరికల్చర్ అధికారి గీతారాణి, మత్స్యశాఖ అధికారి నాగరాజు, వ్యవసాయశాఖ ఏడీఏ ధనంజయరెడ్డి పాల్గొన్నారు.

జీర్ణోద్ధరణ పనుల శిలాఫలకం ఆవిష్కరణ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ జీర్ణోద్ధరణ, పునః ప్రతిష్ట పనుల శిలాఫలకాన్ని మంగళవారం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అత్యంత ప్రాచీన ఆలయమైన తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయాన్ని పునర్నిర్మాణానికి సంకల్పించారు. ఈ మేరకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు సమకూర్చి ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టారు. పునర్నిర్మాణ పనుల శిలాఫలకావిష్కరణకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన టీటీడీ చైర్మన్‌కు దేవదాయ శాఖ అధికారులు, అర్చకులు సాంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఆలయ పునః ప్రతిష్ట పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని టీటీడీ చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ



ఎమ్మెల్యే వివాహ కానుకను అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఇతర నాయకులు

చంద్రగిరి: ముంగిలిపట్టు గ్రామంలో పెళ్లి జంటకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందజేస్తున్న పెళ్లి కానుక ను యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ముంగిలిపట్టుకు చెందిన విజయ, వెంకటరమణ కుమారుడు ఉదయ్‌కుమార్‌కు, చిత్తూరు జిల్లా సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి గ్రామస్తులు గంగాదేవి, ఎర్రయ్య కుమార్తె చిన్నికి ఈనెల 13వ తేదీ వివాహం నిశ్చయమైంది. విషయం తెలుసుకున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పెళ్లి కుమారుని ఇంటికి చేరుకొని చెవిరెడ్డి పెళ్లి కానుకను పంపిణీ చేశారు. (రూ.45వేలు విలువ చేసే) బంగారం తాళిబొట్టు, వెండి మెట్టెలు, వెండి భాసి కాలు, పట్టు బట్టలు, శ్రీవారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ పెళ్లి జరిగిన పెళ్లి కానుకలు పంపిణీ చేసి చెవిరెడ్డి కుటుంబం ఆదుకుంటుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, సర్పంచ్ భారతి దామోదర్ నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు సులోచన, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

రామచంద్రాపురం: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేవతి అన్నారు. మంగళవారం మండలంలోని అనుప్పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సావాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు, బాలింతలకు, కిశోర బాలికలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, అనుప్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనాగాలమ్మ విగ్రహ ప్రతిష్ట

చంద్రగిరి: జాతీయ రహదారి సమీపంలోని శ్రీనాగాలమ్మ ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు రెండు రోజులుగా వైభవంగా సాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం గణపతిపూజ, ప్రధాన మండపం, దేవతారాధనలు నిర్వహించారు. తిరిగి సాయంత్రం శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఒంటి శివశంకర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కలశ మండపారాధన, యాగాశాలార్చన, శాలాంగ దేవతా హోమాలు, మూర్తి హోమం, కళాహోమం, శాంతి హోమాలు, నీరాజన మంత్ర పుష్ప, చతుర్వేద స్వస్తి ఆశీర్వచనం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు

ఘనంగా వైఎస్ఆర్ సీపీ ఆవిర్భావ దినోత్సవం



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

రామచంద్రాపురం: మండలంలోని నెన్నూరులో వైఎస్ఆర్ సీపీ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా వైఎస్ఆర్ సీపీ పని చేస్తుందని చెప్పారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక భోజనాలు



విద్యార్థులతో ఎంఈఓలు, ఆనందమ్మ, శేఖర్‌ల కుటుంబ సభ్యులు

పాకాల: మండలంలోని చెన్నుగారిపల్లి పంచాయతీ మణిపిరెడ్డిపల్లి ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేశారు. మంగళవారం పి.చెంగయ్య భార్య పి.ఆనందమ్మ, కుమారుడు పి.శేఖర్(ఎంఎస్‌సీ)ల జ్ఞాపకార్థం అంబేడ్కర్ భవన్ సభ్యుడు, ఆనందమ్మ సోదరుడు జి.నరసింహులు, జి.శోభరాణి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాబ్జీ, ఎంఈఓ-2 లింగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భోజనాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. హెచ్ఎంలు జయబాల, శ్రీరాములు, మాజీ జెడ్పీటీసీ టి.పవన్‌కుమార్, సర్పంచ్ కళావతి, ఉపాధ్యాయులు జ్యోతిప్రసాద్, ఆంజనేయులు, రాజేంద్రుడు, రామచంద్ర, అనిల్, అంగన్‌వాడీ కార్యకర్త హేమావతి, మోహన కుమారి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేశాం..



మల్లంగుంటలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- చేపట్టిన అభివృద్ధే నిదర్శనం
- మరింత బాధ్యతగా పనిచేస్తాం..
- సమన్వయకర్తగా నన్ను ఆశీర్వదించండి
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- అభివృద్ధి పనులు ప్రజలకు అంకితం
- తిరుపతి రూరల్ మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల పండుగ

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో కష్టపడి పని చేశాం, అభివృద్ధిని ప్రజలకు చేరువ చేశామనేందుకు కళ్లకు కనిపిస్తున్న అభివృద్ధే నిదర్శనమని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలంలోని పరిధిలో సి.మల్లవరం, పెరుమాళ్లపల్లి, వెంకటపతి నగర్, గాంధీపురం, పేరూరు, చెర్లోపల్లి, పైడిపల్లి, రామానుజపల్లి, గొల్లపల్లి, లింగేశ్వర నగర్ పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. పనులను ప్రజలకు అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఆయా పంచాయతీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం జరిగింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కృషిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తుడా చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పంచాయతీలో వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించారు. శుద్ధ నీటిని ప్రజలకు అందజేసి నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. అలాగే సీసీ రోడ్లు ప్రారంభించి ప్రజల రహదారి ఇబ్బందులను దూరం చేశారు. సచివాలయం నిర్మాణంతో ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేశారు. రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, పాడి పరిశ్రమ అభివృద్ధికి పాల శీతలీకరణ కేంద్రం, శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు, డ్రెయిన్లు, కాలువలు, సమావేశ మందిరంలో ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తిరుపతి రూరల్ మండలంలోని పంచాయతీలు కేంద్రంగా నిలుస్తున్నాయి.

వైఎస్ఆర్ సీపీని గెలిపించుకోవాలి

అభివృద్ధి పనులు, సంక్షేమం రెండు కొనసాగాలంటే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా ఎన్నుకోవాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి సమకాలికంగా చేపట్టామని స్పష్టం చేశారు. రహదారులు లేని పంచాయతీలు లేవన్నారు. ప్రజలకు అవసరమైన వ్యవస్థల నిర్మాణాలతో పంచాయతీలు వెలుగొందుతున్నాయన్నారు. **'మీ బిడ్డగా, మీకు సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వాలని, మరింత బాధ్యతగా పనిచేస్తానని, నన్ను ఆశీర్వదించండి'** అంటూ విన్నవించారు.

రూ.45 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

తిరుపతి రూరల్ మండలంలోఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల పండుగలో..



చెర్లోపల్లిలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి, తాగునీటిని అందిస్తూ....

- సిమల్లవరం పంచాయతీలో రూ.5.01 కోట్లు.. అభివృద్ధి పనులను ప్రారంభించారు.
- పెరుమాళ్లపల్లి పంచాయతీలో రూ.14 కోట్లతో చేపట్టిన 106 అభివృద్ధి పనులను ప్రారంభించారు.
- పుదిపట్ల పంచాయతీలో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి భూమి పూజ చేశారు. అందులో రూ.43 లక్షలు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.
- గాంధీపురం పంచాయతీలో రూ.5.50 కోట్ల అభివృద్ధి పనులను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభం.
- వెంకటపతి నగర్ పంచాయతీలో రూ.2.96 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం.
- పేరూరు పంచాయతీలో రూ.8.85 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి.
- చెర్లోపల్లి పంచాయతీలో రూ.4 కోట్ల పనులు ప్రారంభం
- రామానుజ పల్లిలో రూ.2.26 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం
- పైడిపల్లి పంచాయతీలో రూ.1.67 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం
- గొల్లపల్లి పంచాయతీలో రూ.2.67 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన తుడా చైర్మన్ రూ.35 లక్షలతో నిర్మాణం చేయనున్న సీసీ రోడ్డు పనులను జేసీబీతో ప్రారంభించారు.
- లింగేశ్వర నగర్ పంచాయతీలో రూ.3.48 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎంపీపీ వేముల యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిక్షణతో ఉపాధికి ఊతం



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, మాస్ అధ్యక్షుడు జ్ఞానశేఖర్‌రెడ్డి

తిరుపతి రూరల్: ఉపాధికి ఊతం ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గాంధీపురంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తిరుపతి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి, మహర్షి అభ్యుదయ సేవా సంస్థ(మాస్) అధ్యక్షుడు జ్ఞానశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన శిక్షణలో భాగంగా తిరుపతి రూరల్ మండలంలో 5 వేల మంది మహిళలు టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. గతేడాది కూడా తిరుపతి రూరల్ మండలం పరిధిలో టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను ఆర్థికంగా చేయూత కల్పించేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కృషి చేశారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రూరల్ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. విశ్వకర్మ యోజన ద్వారా చంద్రగిరి నియోజకవర్గంలో శిక్షణ పూర్తిచేసుకుని మహిళా అభ్యర్థులకు వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వకర్మ యోజన ద్వారా అనేక శిక్షణా కార్యక్రమాలను భారత ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. మేస్త్రీ, బార్బర్, కుమ్మరి తదితర చేతివృత్తులకు శిక్షణకు అవకాశం ఉందన్నారు. ఎక్కువ మంది టైలరింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నారని తెలియజేశారు. మాస్ సంస్థ అధినేత జ్ఞానశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కుట్టుమిషన్, శిక్షణ సమయంలో రూ.500 వారి అకౌంట్‌లో జమ చేస్తున్నట్లు తెలిపారు. రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు.

రాష్ట్రానికి చంద్రగిరి ఆదర్శం



కందులవారిపల్లిలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- చంద్రగిరిలో ప్రారంభోత్సవాల పండుగ
- రూ.200 రూపాయలతో అభివృద్ధి
- చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వెల్లడి

చంద్రగిరి: అభివృద్ధిలో రాష్ట్రానికే అగ్రగామిగా చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభివృద్ధి చేశారని యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. చంద్రగిరి మండలం పనపాకం, కల్‌రోడ్డుపల్లి, ఎం.కొంగరవారిపల్లి, ఐతేపల్లి, అగరాల, కొటాల, చిన్నరామాపురం, కందులవారిపల్లి, నరశింగాపురం, మిట్టపాళెం, రామిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను మంగళవారం ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డిలతో కలసి ఆయన ప్రారంభించారు. సీసీ రోడ్లు, రైతు భరోసా భవనాలు, వైఎస్ఆర్ సమావేశ మందిరాలు, తారు రోడ్లు, గ్రావెల్ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్న ఐదు సంవత్సరాల పాలనలో చంద్రగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కనబడుతోందని ఆయన తెలియజేశారు. అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, తుడా చైర్మన్ మోహిత్రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. నారావారిపల్లెలో సైతం 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఆయన వెల్లడించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, బోస్ చంద్రారెడ్డి, పసల నాగరాజు, వైఎస్ఆర్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు చేగు ప్రశాంత్ గుప్తా, మట్టా మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సాగర్, సర్పంచులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా వైఎస్ఆర్ సీపీ



జగనన్న చేయూత చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

పాకాల: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వారికి సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం మన వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం దామలచెరువులో 4వ విడత జగనన్న చేయూత కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మట్లాడుతూ ప్రతీ ఏడాది రూ.18,750 ప్రభుత్వం జగనన్న చేయూత పథకం ద్వారా అందిస్తోందని పేర్కొన్నారు. అర్హతే ప్రామాణికంగా 45 సంవత్సరాలు పైబడి, 60 సంవత్సరాలకు మించకుండా ఉన్న ప్రతీ మహిళకు ఈ నగదును అందజేస్తుందని వివరించారు. మండలంలో 2638 మహిళలకు రూ.4.95 కోట్ల నగదును విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మహిళలు అందరూ ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తోన్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు మరింతంగా అభివృద్ధి చెందాలన్నా, రాబోయే రోజుల్లో ఉన్నతంగా బతకడానికి వైఎస్ఆర్ సీపీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, సర్పంచ్ సునీత, ఎంపీటీసీ గౌతమి, రహీం, ఖాజామస్తాన్, హసీన, వినాయక, హరిప్రసాద్‌రెడ్డి, లోకేష్, ఏపీఎం కోమలాదేవి, సీసీలు పాల్గొన్నారు.

ప్రజలంతా మా కుటుంబ సభ్యులే...



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి



మంగళ హారతులు పడుతున్న మహిళలు

పాకాల: నియోజవర్గంలోని ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులేనని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పలు పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులను చెవిరెడ్డి లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. పంచాయతీకి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన చెవిరెడ్డి లక్ష్మికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కొత్త ఒడ్డిపల్లి పంచాయతీలో 3.05 కోట్లు, రమణయ్యగారిపల్లి పంచాయతీలో రూ.3.10 కోట్లు, మద్దినాయనపల్లి రూ.6.90 కోట్లు, చెన్నుగారిపల్లి పంచాయతీ రూ.3.03 కోట్లు, గానుగపెంట పంచాయతీ రూ.4.76 కోట్లు, ఉప్పరపల్లి పంచాయతీ రూ.5.90 కోట్లు, దామలచెరువు పంచాయతీలో రూ.11.75 కోట్లు, పాకాల పంచాయతీ రూ.19.27 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వివరించారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సమావేశ మందిరాలు, యోగా ధ్యానమందిరాలు, మినరల్ ఆర్వో వాటర్‌ప్లాంట్లు, ఆర్.బీ.కే మందిరాలను నిర్మించారని తెలిపారు. ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ఆర్‌సీపురం



వైఎస్ఆర్ చేయూత చెక్కును అందజేస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి


రామచంద్రాపురం: తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నెన్నూరు, నడవలూరు, గంగిరెడ్డిపల్లి, సీరామాపురం ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రభుత్వ, తుడా ఉమ్మడి నిధులతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డిలతో కలసి ప్రారంభించారు. నెన్నూరు, నడవలూరు, గంగిరెడ్డిపల్లి, సీరామాపురం పరిధిలో జరిగిన 66 పనులకు గానూ రూ.6.90కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు.

ఎర్రావారిపాళెంలో ప్రారంభోత్సవ పండుగ



రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో రఘునాథరెడ్డి తదితరులు

భాకరాపేట(ఎర్రావారిపాళెం): ఎర్రావారిపాళెం మండలంలో మంగళవారం ప్రారంభోత్సవ పండుగ నిర్వహించారు. మండలంలోని కమ్మలయ్యగారి పల్లి, చింతగుంట, నెరబైలు, కూరపత్తివారి పల్లి గ్రామ పంచాయతీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఆయా పంచాయతీలలో సీసీ రోడ్లు, సమావేశ మందిరాలు, ధ్యాన మందిరాలు, మంచినీటి వాటర్ ట్యాంకులు, కర్మక్రియల భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి వైఎస్ఆర్ సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీపీ ఊటుకూరి రెడ్డమ్మ, చెంగల్‌రెడ్డి, జెడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, నెరబైలు డివిజన్ అధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి, కమ్మల సర్పంచ్ వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ సాంబశివాచారి, చింతకుంట సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ లోకేష్(బాబి), నెరబైలు ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, కూరపర్తివారిపల్లి సర్పంచ్ జయమ్మ రమణారెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు జయంత్, రఘునాథ రెడ్డి, సహదేవ రెడ్డి, రామచంద్ర రెడ్డి, వెంకట్రామరెడ్డి(కోటి రెడ్డి) తదితరులు పాల్గొన్నారు.



సమావేశమందిరాన్ని ప్రారంభిస్తున్న చెవిరెడ్డి రఘునాథరెడ్డి